క్లుప్తంగా

బాధిత కుటుంబానికి పరామర్శ

దామరగిద్ద: మండలంలోని కాన్‌కూర్తి, వత్తుగుంట్ల గ్రామంలో చాకలి మొగులప్ప, ఇటీవల ఆర్టీసీ బస్సు యాక్సిడెంట్‌లో మృతిచెందిన కుటుంబ సభ్యులను బుధవారం ఎమ్మెల్యే పర్ణికారెడ్డి పరామర్శించారు. కాన్‌కూర్తికి చెందిన చాకలి మొగులప్ప కుటుంబ సభ్యులకు రూ. 15వేల ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు బాల్‌రెడ్డి, బస్వరాజ్, ఖాజమియా, వెంకట్ రాంరెడ్డి, రఘు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నర్వ: మండలంలోని కల్వాల్ గ్రామానికి చెందిన పంచాయతీ సిబ్బంది వాటర్‌మెన్ నర్సింహులు అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మహేశ్వరమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.8 వేలను ఆర్థికసాయంగా అందజేశారు. గ్రామస్తులు ఆంజనేయులు, అంజన్న, రాముగౌడ్, గోపి, నర్సింహులు, కృష్ణ తదితరులున్నారు.

లక్ష్మీపూర్‌లో మహా చండీయాగం

నారాయణపేట రూరల్: మండలంలోని లక్ష్మీపూర్‌లో ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం మహా చండీయాగం నిర్వహిస్తున్నట్లు గ్రామ మాజీ సర్పంచ్ రామ్మోహన్ తెలిపారు. అదేవిధంగా శుక్రవారం ఆలయ ప్రాంగణంలో శ్రీనివాస కల్యాణం జరుగుతుందని, లోక కల్యాణం కోసం నిర్వహించే ఆయా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక



కోస్గి రూరల్: ఎమ్మార్పీఎస్ మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు గోనెపాటి కల్యాణ్ మాదిగ సమక్షంలో బుధవారం పట్టణంలోని అతిథి గృహంలో ఎన్నికయ్యారు. మండల అధ్యక్షుడిగా కొత్తపల్లి కనకప్ప, ఉపాధ్యక్షుడిగా నాగ్లల లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా, బాలయ్య, కార్యదర్శి అంజిలప్ప, ప్రచార కార్యదర్శి కొండయ్య, కో శాధికారి గుర్రాల కృష్ణయ్య ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ప్రమోద్, కృష్ణ, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

అవకతవకలపై విచారణ చేయించాలి



మాగనూర్: ముడుమల్ ఎత్తిపోతల పథకం కాంట్రాక్టర్‌ను నిర్వహణ బాధ్యతల నుంచి తప్పించాలని కొల్పూర్ గ్రామ రైతులు డిమాండ్ చేశారు. ఎత్తిపోతల పథకం నిర్వహణలో అవకతవకలు జరిగాయని విచారణ చేయాలని రైతులు డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఎత్తిపోతల నిర్వహణ సంబంధించిన లెక్కలు వెల్లడించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆయనను బాధ్యతల నుంచి తప్పించాలని కోరుతూ.. శిక్షణ కలెక్టర్ గరిమానరులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కొల్పూర్, మందిపల్లి తదితర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

రహదారుల మరమ్మతులు

మరికల్: మండలంలోని కన్మనూర్‌లో అధ్వానంగా మారిన రహదారులను మరమ్మతు చేయాలని గ్రామ యువకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. దీంతో యువతనే తమసొంత ఖర్చులతో బుధవారం రహదారులకు మరమ్మతు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా యువక మండలి అధ్యక్షులు సురేందర్‌గౌడ్ మాట్లాడుతూ.. గత కొన్నిరోజుల నుంచి మరమ్మతుకు నోచుకుని రహదారుల విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారినుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో పొక్లెయిన్ సాయంతో రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చి మరమ్మతు చేయించమన్నారు.



వన మహోత్సవానికి ఏర్పాట్లు

- లక్ష్యం 1.40 లక్షల మొక్కలు
- 30 నర్సరీల్లో పెంపకం
- బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి
- సీడింగ్ దశలో నర్సరీలు



ఉద్మల్‌గిద్ద నర్సరీలో నీళ్లు పడుతున్న వనసేవక్

దామరగిద్ద: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా వచ్చే ఏడాదికి మొక్కల పెంపకాన్ని నర్సరీలను సిద్ధం చేస్తున్నారు. ఉపాధిహామీ పథకంలో ప్రతి గ్రామంలో మొక్కల పెంపకానికి నర్సరీలను పెంచుతున్నారు. మండలంలోని మొత్తం 30 గ్రామ పంచాయతీల్లో ఆయా గ్రామాల విస్తీర్ణం జనాభా, మొక్కలు నాటేందుకు గల స్థల సదుపాయానికి అనుగుణంగా మొక్కల సంఖ్యను నిర్ధారించి ఒక్కో నర్సరీలో 4వేల నుంచి 5వేల మొక్కలను పెంచుతున్నారు.

లక్ష్యం 1.40 లక్షల మొక్కలు

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 30 నర్సరీలో 1.40 లక్షల మొక్కలను పెంచేందుకు అధికారులు లక్ష్యం నిర్దేశించారు. ఆయా నర్సరీల నిర్వహణకు మొక్కల సామర్థ్యాన్ని బట్టి నిధులను కేటాయిస్తున్నారు. ఇప్పటికే సీడ్ ట్రీట్‌మెంట్ చేపట్టి, ఎస్ఎస్‌పీ వంటి డీకంపోజ్ ఎరువులతో సారవంతమైన మట్టితో బ్యాగ్ ఫిల్లింగ్ చేపట్టి విత్తనాలను విత్తారు. వన సేవక్‌లతో పాటు బ్యాగ్ ఫిల్లింగ్ తదితర పనులు చేపట్టిన కూలీలకు బిల్లులు ఈజీఎస్ ద్వారా చెల్లిస్తున్నారు. గతంలో ప్రైవేట్ స్థలాలను రైతుల నుంచి లీజుకు తీసుకొని నిర్వహించే వారు కాగా పలు గ్రామాల్లో పంచాయతీ బోరు నీటితో ప్రభుత్వ స్థలాల్లో పెంచుతున్నారు. ప్రైవేట్ రైతుల పొలాల్లో పెంచుతున్న నర్సరీలకు సైతం అద్దె చెల్లింపు నిలిపివేసి కేవలం వన సేవకుడిగా భూమి సమకూర్చిన రైతుకు వేతనం అందిస్తున్నారు.

తగ్గిన ప్లాంటేషన్ లక్ష్యం..

మండలంలో 3 లక్షలకు పైగా పెంచే మొక్కల లక్ష్యాన్ని ప్రస్తుతం 1.40 లక్షలకు కుదించారు. మొక్కలు నాటేందుకు స్థలం లభించడం లేదనే కారణంతోపాటు మొక్కల పెంపకాన్ని గ్రామ పంచాయతీలకు అప్పగించడంతో అవసరం మేరకు మొక్కలు పెంచుతున్నారు. ప్లాంటేషన్ కింద రైతులు తమ పంటపొలాల గట్లపై మొక్కలను పెంచేందుకు అనువైన టేకు మొక్కల పెంపకం తగ్గింది. హోంస్టెడ్, ఎవెన్యూ ప్లాంటేషన్‌కు సంబంధించి తాటి, ఈత మొక్కల పెంపకంపై ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందని అధికారులు అంటున్నారు. ఇక పండ్ల మొక్కలు చింత, కానుగ, మునగ, సుబాబుల్ వంటి మొక్కలను పెంచుతున్నారు.

నర్సరీల ఏర్పాటుకు చర్యలు..



మండలంలో అన్ని నర్సరీలో నిర్దేశించిన మొక్కలను పెంచి వాటిని సంరక్షించేందుకు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నాం. ఉన్నతాధికారుల ఆదేశాలతో మొత్తం 1.40 లక్షల మొక్కల పెంపకాన్ని లక్ష్యం నిర్దేశించాం. ప్రస్తుతం బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తికాగా విత్తనాలు నాటుతున్నారు. ఉపాధిహామీ వనసేవకుల ద్వారా నర్సరీల సంరక్షణ చేపట్టాం.

– జయమ్మ, ఏపీఓ, దామరగిద్ద

కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు: కలెక్టర్

- మక్తల్‌లోని ఊట్కూర్ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

మక్తల్: కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధ్యమని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మక్తల్ పట్టణం నారాయణపేట క్రాస్‌రోడ్డులో కొనసాగుతున్న ఊట్కూర్ సాంఘిక సంక్షేమశాఖ బాలికల గురుకుల పాఠశాలను బుధవారం రాత్రి కలెక్టర్, శిక్షణ కలెక్టర్ గరిమానరులు తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. టీచర్స్ మెస్ కమిటీలతో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. బియ్యం, నిత్యవసర సరుకులను పరిశీలించారు. భోజనం చేసిన అనంతరం విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. మెనూ ప్రకారం అల్పాహారం, రాత్రికి భోజనం, స్నాక్స్ అందించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ గరిమానరుల, తహసీల్దార్ సతీష్‌కుమార్, ఎంపీడీఓ రమేష్, కమిషనర్ భోగేశ్వర్ ఉన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న షీటీం సిబ్బంది

ధన్వాడ: అమ్మాయిలను వేధిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య తెలియజేశారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, అలాంటి వారి ఫోన్‌కాల్స్‌తో పాటు సోషల్ మీడియాలో దూరం ఉండాలని తెలిపారు. ఎవరైనా మహిళలను వేధింపులకు గురిచేస్తే వెంటనే 100కు ఫోన్ చేసి సమాచారం అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అబ్దుల్‌ముజీబ్, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేట రూరల్: పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను బుధవారం ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలను కొనసాగించాలని, అందరూ గాంధీయ మార్గంలో నడవాలని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి, మారుతి, సంస్థ జిల్లా అధ్యక్షులు డా. నర్సింహారావు సగిరి, యశ్వంత్ లాండగే, శ్రీనివాస్ దోత్రే,, సురేష్ కుమార్ పాల్గొన్నారు.

నేడు ఎంపీ, ఎమ్మెల్యే పర్యటన

మరికల్: మండలంలోని ఇబ్రహీంపట్నం, పెద్దచింతకుంట, తీలేర్ గ్రామాల్లో జరిగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం కోసం ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే పర్ణికారెడ్డి హాజరవుతున్నారని కాంగ్రెస్ నాయకులు సూర్యమోహన్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు వేణుగోపాల్ బుధవారం వేర్వేరు ప్రకటనలో తెలిపారు. అధిక సంఖ్యలో పార్టీల కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నైతిక విలువలు పెంపొందించాలి



నగర సంకీర్తనలో పాల్గొన్న సిద్ధలింగేశ్వరస్వామి

ఊట్కూరు: తల్లిదండ్రులు పిల్లలలో చిన్నప్పటి నుంచే నైతిక విలువలు పెంపొందించేందుకు తల్లిదండ్రులు కృషి చేయాల్సిన అవసరం ఉందని నేరుడుగం పీఠాధిపతి శ్రీ సిద్ధ లింగేశ్వరస్వామి అన్నారు. బుధవారం మండలంలోని లింగేశ్వరస్వామి పుణ్యారాధన ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మేన్‌బజార్ తదితర ప్రాంతాలలో శివనామ స్మరణ చేస్తూ నగర సంకీర్తన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో నైతిక విలువలు అడుగంటి పోయాయని, దీంతో యువత పెడదారి పడుతుందని అన్నారు. పిల్లలకు విలువలతో కూడిన చదువు, దైవభక్తి, దేశభక్తి పెంపొందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో భక్తులు భాస్కర్, లక్ష్మారెడ్డి, కృష్ణయ్యగౌడ్, నీల్‌రాజు, హన్మంతు, ప్రతాప్‌రెడ్డి, పవన్, నర్సింహారెడ్డి, రణవీర్, శివస్వాములు పాల్గొన్నారు.

మంత్రి దామోదర రాజనర్సింహకు వినతి



మక్తల్: పట్టణంలో పారామెడికల్, నర్సింగ్ కళాశాలను మంజూరు చేయాలని కోరుతూ.. ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు వినతి పత్రం అందజేశారు. అలాగే దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా అధ్యక్షుడు నాగేష్‌గౌడ్ వినతి పత్రం అందజేశారు.

తహసీల్దార్‌కు సన్మానం

కృష్ణా: మండల తహసీల్దార్ బి.వెంకటేష్‌ను మండల బీఆర్ఎస్ నాయకులు బుధవారం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మ్యాకలి సురేష్, మహాదేవ్, భీమ్, గోపాల్, కురుమూర్తి, శివప్ప తదితరులు ఉన్నారు.

నేడు ఖేలో భారత్ క్రీడోత్సవ్

నారాయణ పేట ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని స్థానిక మినీ స్టేడియంలో నేడు ఖేలో భారత్ క్రీడోత్సవ్ నిర్వహిస్తున్నట్లు ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నరేష్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల, కళాశాల విద్యార్థులు పాల్గొనేలా హెచ్‌ఎంలు, ప్రిన్సిపాల్‌లు చొరవ చూపి వారిలో ఉన్న క్రీడా నైపుణ్యాలు వెలికి తీయాలని కోరారు. కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులు సహకరించి చేయాలన్నారు.

రామాలయంలో ప్రత్యేక పూజలు



అమరచింతలో పూజలు చేస్తున్న భక్తులు



సల్కెలాపురంలో దీపాలు వెలిగించి పూజలు చేస్తున్న మాలధారులు

అమరచింత: అయోధ్యలో బాలరాముడి విగ్రహం ప్రతిష్ఠించిన రోజును పురస్కరించుకుని మండల కేంద్రంలోని రామాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. హిందువులు తమ ఇళ్ల ముంగిట దీపాలను వెలగించి శ్రీరాముడిని ఆరాధించారు. ఏళ్లుగా కలలు కన్న రామాలయం ఆలయ నిర్మాణం పూర్తవ్వడంతో పాటు బాలరాముడిని ఆలయంలో ప్రతిష్ఠించి పూజలు చేసుకునే భాగ్యం కలగడం అదృష్టమని బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మేర్వరాజు తెలిపారు.

ఖిల్లాఘనపురం: మండలంలోని సల్కెలాపురం గ్రామంలో బుధవారం రాత్రి శివ మాలధారులు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయోధ్యలో రామ మందిరం ప్రారంభించి నేటికి సంవత్సరం కావస్తుండటంతో మాలధారులు ఆంజనేయస్వామి ఆలయం ఆవరణలో జై శ్రీరాం అనే అక్షరాల మాదిరి దీపాలు వెలిగించారు.

బోనస్ ఇవ్వాలని వినతి..



ఏఓకు వినతి పత్రం అందిస్తున్న నాయకులు

నారాయణపేట: ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన సన్న వడ్లకు బోనస్ రూ.500 వెంటనే చెల్లించాలని కోరుతూ.. బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏఓ జయసుధకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అశోక్, అంజిలయ్యగౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల్లో ప్రధానమైన సన్న రకాల వడ్లు పండించిన రైతులకు క్వింటాల్‌కు రూ. 500లు బోనస్ ఇస్తామన్నారన్నారు. వడ్లు అమ్ముకున్న రైతులకు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో జమచేయలేదని, వెంటనే జమచేయాలని కోరారు. విన్నవించిన వారిలో ఆ సంఘం నాయకులు శివకుమార్ తదితరులు ఉన్నారు.

ఘనంగా బీరప్ప బండారు ఉత్సవం



ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

ఆత్మకూర్: పట్టణంలో బుధవారం బీరప్ప దేవర బండారు ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఐదేళ్లకో పర్యాయం నిర్వహించే దేవర్ల ఉత్సవాన్ని కురుమలు నియమ నిష్టలతో జరుపుకొంటారు. కుర్వడొళ్ల చప్పుళ్లతో దేవర్లను ఆలయానికి తీసుకొచ్చి ప్రత్యేక పూజలు చేశారు. బీరప్ప పటం వేసి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బంగారంగా కొలిచే పసుపును బండారుగా ఒకరిపై ఒకరు చల్లుకుని మొక్కులు తీర్చుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి, కౌన్సిలర్ మహేశ్వరి పాల్గొని పూజలు నిర్వహించారు.

రోడ్డు భద్రతపై మండల స్థాయి పోటీలు



వ్యాసచరన పోటీలను పరిశీలిస్తున్న ఎంఈఓ



మద్దూరులో..

నర్వ: రోడ్డు భద్రతపై బుధవారం విద్యార్థులకు మండల స్థాయి పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీహెచ్ఎస్ మండలంలో నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా వ్యాసరచన పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు. అనంతరం విజేతలకు ఎంఈఓ రామకృష్ణ బహుమతులు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, సీఆర్పీ నర్సింహులు తదితరుల పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా పోటీలు

మద్దూరు: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం క్రీడా పోటీలను ప్రారంభించినట్లు ఫిజికల్ డైరెక్టర్ వెంకటప్ప తెలిపారు. సీనియర్, జూనియర్ బాల బాలికల విభాగంలో కబడ్డీ , ఖోఖో, వాలీబాల్ జరుగుతుందని పేర్కొన్నారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం సవిత పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం చేద్దాం

నారాయణపేట రూరల్: జిల్లా మెడికల్ దుకాణాల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 24న రక్తదాన శిబిరం ఏర్పాటుచేస్తున్నట్లు కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గందె ఉమాకాంత్ తెలిపారు. జాతీయ స్థాయిలో సంఘం స్థాపించి 75 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం



మాట్లాడుతున్న శ్యాసం రామకృష్ణ

కోస్గి రూరల్: ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్యాసం రామకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు పూర్తిగా అమలు కాకపోవడంతో ప్రజలు ప్రభుత్వంపై నమ్మకం కోల్పోయారని, గ్రామసభలకు సైతం రావడం లేదన్నారు. ఇచ్చిన హామీలు ప్రజలకు చేరేవరకు పోరాడతామని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జనార్దన్, వెంకటనర్సింహులు, సాయిలు, నిరంజన్‌రెడ్డి, రుక్మప్ప, రుద్రప్ప, మోహన్‌గౌడ్, చెన్నకేశవులు, బాలాజీ, రాజు, నర్సింహులు పాల్గొన్నారు.

రెండోరోజు కొనసాగిన గ్రామ సభలు



నిడ్జింత సభలో పాల్గొన్న ఆర్డీఓ రాంచందర్

కొత్తపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలు అర్హులందరికీ అందుతాయని ఆర్డీఓ రాంచందర్ అన్నారు. బుధవారం మండలంలోని నిడ్జింతలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికీ అందేలా పకడ్బందీగా చర్యలు చేపడుతున్నామన్నారు. తహసీల్దార్ జయరాములు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

కోస్గిరూరల్: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని తహసీల్దార్ శ్రీనివాసులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని నిర్వహించిన గ్రామసభలో వారు పాల్గొని మాట్లాడారు.. అనంతరం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

ప్రశాంతంగా గ్రామ సభలు

ఊట్కూరు: మండలంలో నిడుగుర్తి, లక్ష్మిపల్లి, నాగిరెడ్డిపల్లి, మల్లెపల్లి, ముగ్దుంపూర్, ఎర్గాట్‌పల్లి, పెద్దపొర్ల, కొత్తపల్లి గ్రామాల్లో రెండోరోజు నిర్వహించిన గ్రామసభ ప్రశాంతంగా కొనసాగాయి. అనంతరం వివిధ పథకాల జాబితాను అధికారులు చదివి సభలో వినిపించారు. ఎంపీడీఓ ధనుంజయ్యగౌడ్, తహసీల్దార్ రవి పాల్గొన్నారు.

గ్రామసభల్లో మొత్తం 3849దరఖాస్తులు

కృష్ణా: మండలంలో ఆయా గ్రామాల్లో లబ్ధిదారులు మొత్తం 3849దరఖాస్తులు చేసుకున్నారు. రేషన్ కార్డులకు 876, రైతు ఆత్మీయ భరోసాకు 252, ఇందిరమ్మ ఇళ్లు 1281, రైతు భరోసాకు 1490దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ వెంకటేష్ తెలిపారు.

మద్దూరు: మండలంలోని రెనివట్లలో నిర్వహించిన గ్రామ సభలో అధికారులు జాబితాను చదివి వినిపించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లకు 252, కొత్తరేషన్ కార్డులకోసం 504, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 66 దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమాల్లో పీఏసీఎస్ చైర్మన్ నర్సింహ, ఎంపీడీఓ నర్సింహారెడ్డి, తహసీల్దార్‌లు మహేష్‌గౌడ్, జయరాములు పాల్గొన్నారు.

రుద్రసముద్రంలో ఆందోళన

మక్తల్: మండలంలోని రుద్రసముద్రం గ్రామంలో జరిగిన గ్రామ సభలో ప్రజలు లబ్ధిదారుల జాబితాలో అర్హులైన వారి పేర్లు లేవంటు కాసేపు ఆందోళన చేపట్టారు. అలాగే కొత్త రేషన్‌కార్డుల కోసం దాదాపు 460 దరఖాస్తులు చేసుకున్నారు. తహసీల్దార్ సతీస్‌కుమార్, ఎంపీడీఓ రమేష్ కుమార్, ఏఓ మిథున్ చక్రవర్తి, రాజు పాల్గొన్నారు.

రేషన్‌కార్డులకు దరఖాస్తులు

మరికల్: గ్రామసభలో రేషన్ కార్డులకోసం ప్రకటించిన జాబితాలో అర్హుల పేర్లు లేకపోవడంతో చిత్తనూర్, అప్పంపల్లి, పూసల్‌పహాడ్, పెద్దచింతకుంటలో జరిగిన గ్రామసభలో అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నారు.

కొండపూర్‌లో..

ధన్వాడ: మండలంలోని కొండాపూర్‌లో నిర్వహించిన గ్రామ సభలో పథకాలలో పేర్లురాని వారు అధికారులను నిలదీశారు. డిప్యూటీ తహసీల్దార్ కాశప్ప తదితరులు పాల్గొన్నారు.



కొండాపూర్‌లో..



రుద్రసముద్రంలో



ముడుమాల్‌లో..